
# మా అమ్మే

## ఆచార్య కొలకలూరి ఇనాక్



'కన్నా' పిలుపు విన గానే ఉలిక్కిపడి నిద్ర లేచాను.

ఎదురుగా సరయ. మూడేళ్ళు, కూతురిబిడ్డ.

అప్పుడే అమ్మా నాన్నలతో వచ్చింది. ముద్దుల మూట. మాటల రేడియో, ఆటల టివి.

మా అమ్మ నన్ను చిన్నప్పుడు కన్నా అని పిలిచేది. మరపురాని మాట వినబడి నేను నా బాల్యం చుట్టూ క్షణకాలం పరిభ్రమించాను.

నన్నిలా పిలిస్తే నేను పులకించి పోతానని పాపకెలా తెలుసు. వాళ్ళమ్మ చెప్పిందా? ఆమెకెలా తెలుసు? నేను చెప్పి ఉంటానా?

నా బుగ్గమీద చేత్తో రాస్తున్న పాపముఖం అచ్చం మా అమ్మ ముఖం లాగే ఉంది. ఆమెలాగే దుప్పటి లాగేస్తూ ఉంది. ఎంత ముచ్చటగా ఉంది. ఈ పని నా కూతురూ చేయదు. నా భార్యా చేయదు. ఏం అధికారం? తల్లి అధికారం!

మంచం దిగి, మనుమరాలిని ఎత్తి ముద్దాడితే 'దిగను' అంది. దించలేదు. కూతుర్ని, అల్లుణ్ని పలకరించి, భార్యదగ్గరకు పాపను తీసుకుపోతే, ''పిల్లా! ఏం నిద్ర?'' అంది.

భాగీరథి గబుక్కున లేచి కూర్చుంది, అత్త పిలిస్తే లేచినట్లు!

ఆమె అదిరిపడింది. లేచి కూర్చుని నవ్వి ''ఏమీ'' అంది.

పెళ్ళయిన కొత్తలో భాగీరథిని మా అమ్మ పిల్లా అనో, కోడలు పిల్లా అనో పిలిచేది.


''అత్తమ్మ గుర్తుకు వచ్చింది. ఆశ్చర్యంగా ఉంది పిలుపు' అంది.

మా అమ్మ పరమపదించి ఐదేళ్ళయింది. పాప మూడేళ్ళ క్రితం పుట్టింది. మా అమ్మ మాటలు పనులు పాప వినలేదు. చూడలేదు.

సరయ ఇంటిదగ్గర ఆటపాటల్లోనో, స్కూలులోనో కొన్ని మాటలు నేర్చుకుంటూ ఉండవచ్చు. మూణ్ణెల్లనుంచి స్కూలుకు పోతూవుంది.

హాల్లోకి వచ్చినప్పుడు తన చిన్నారి సంచిలోంచి చిన్ని చిన్ని బెల్లం ముక్క చిట్టిపొట్టి చేతివేళ్ళతో తడిమి తీస్తూ మూతంతా తిప్పుతూ, కళ్ళు సీతాకోకచిలుకల్లే ఎగురుతూ ఉండగా ఇచ్చి ''తినూ!'' అంటూ నోట్లో పెట్టింది.

నా కూతురు సరయకు బెల్లం ఇవ్వదు.





## మల్లికా లవ్‌స్టోరీ

**మ**ల్లికా షెరావత్‌కి చాలామందితో క్లోజ్ లింక్‌లున్నాయని బాలీవుడ్ పత్రికలు నిరంతరం రాస్తూనే వున్నాయి. గోవింద్ మీనన్, బాబీ బేడీ, మహేష్‌భట్ ఇలా చాలా పేర్లు ఈ జాబితాలో చేరాయి. ఈమధ్యనే జాకీచాన్ కూడా మల్లికా లవర్స్‌లో ఒకడుగా చేరాడు. జాకీ ఈమధ్య ఇండియాకి షూటింగ్‌కి వచ్చినప్పుడు ఇద్దరి మధ్య ఏదో నడిచిందని గగ్గోలు. మల్లికా ఇలాంటివి పట్టించుకోదు. ఇప్పుడు తాజాగా ఇటలీ బాయ్‌ఫ్రెండ్‌తో తిరుగుతోంది. ఈమధ్యనే ఇటలీ కూడా వెళ్ళివచ్చింది. 'మనసు ఇటలీలో, మనిషి ఇండియాలో' అని పాటలు కూడా పాడుతోందట!

స్వీట్లు కూడా తిననివ్వదు.

"నీకు బెల్లం ముక్క ఎక్కడిది?"

"మనదే" అంది. నాది అనలేదు. మాది అనలేదు. మనదే అంది. ఊరినుంచి తెచ్చినట్లుంది. ఎందుకు తెచ్చింది? నాకోసం. నాకిష్టమని. ఎవరు చెప్పారు. సంతోషంగానూ, ఆశ్చర్యంగానూ, ఆలోచిస్తుంటే గందరగోళంగానూ వుంది.

సరయ పుటకలకు నేను అల్లుడివాళ్ళ ఊరు వెళ్ళాను. ప్రసవాల గదినుంచి తల్లికంటే ముందు బిడ్డను బెడ్డుమీదికి తీసుకువచ్చారు.

ముఖం చూడగానే మా అమ్మ గుర్తుకు వచ్చింది.

అంతవరకు కళ్ళు తెరవని పసికందు పరమతీత పూవు, బుల్లి బుజ్జాయి, నేను చేతుల్లోకి తీసుకోగానే, దీపాల్లాంటి కళ్ళు తెరచి చూచి, పెదాలు కదిపి, బుగ్గలు వంచి నవ్వింది.

నాకు కళ్ళు తిరిగాయి. ఎంత అద్భుతంగా నవ్వింది. ఆ నవ్వు అచ్చంగా మా అమ్మ నవ్వు.

కళ్ళు విప్పితే చంద్రోదయం. వెన్నెల. పెదాలు కదిపితే ముఖమంతా పల్చటి వెలుతురు. బుగ్గలు బంగారు రేకుల్లా ఆకుల్లా సన్నగా, చిన్నగా నున్నగా, సొట్టబుగ్గలతో, అది అసలు సిసలు మా అమ్మ నవ్వు.

పాలు పట్టిస్తున్న నర్సును కదలనీయకుండా స్పూను పట్టుకొంది గట్టిగా బిర్రుగా సరయ. పాప పట్టునుంచి స్పూనును తప్పించటానికి నర్సు ప్రయత్నిస్తుంటే భయం వేసి, పాప వేళ్ళు విడదీసి స్పూనుకు విడుదల కలిగించాను కానీ, నా చూపుడు వేలు పాపచేతికి చిక్కిపోయింది. గట్టిగా పట్టుకొంది. బంధించింది. విడిపించుకోలేకపోయాను.

మా అమ్మ నా చూపుడు వేలు పట్టుకొని నడిపించేది. ఆడించేది. ఆడేది.

పాప చేతి స్పర్శ మా అమ్మ చేతి స్పర్శలాగా ఉంది. ఆ సుఖం కోసం పాప గుప్పిట్లోనే వేలు ఉండనిచ్చాను. పట్టరాని ఆనందం. ఊపిరాడనంత సంతోషం.

నా కూతుర్ని తీసుకువచ్చారు. పలకరించాను. నా కూతురివాళ ఎక్కువగా ముద్దొస్తూ వుంది. పాపను పక్కలో వేశారు.

పాపది నవ్వు ముఖం. వికసించే పువ్వు. పరిమళించే చంద్రోదయం. నవ్వు ముఖం మీదే కాదు మంచమంతా పరుచుకుంది.

నిద్రపోతూ బుజ్జి చేతులు గడ్డంకింద పెట్టుకుని పెదాలు చప్పరిస్తూ ఉంది.

పెరుగుతున్న కొద్దీ సరయ ముఖంలో మా అమ్మ ముఖం స్పష్టంగా కనిపించసాగింది. ఆకృతిలో కూడా పోలిక.

సరయ మొదటి జన్మదినోత్సవం. వాళ్ళ ఊరు వెళ్ళాను. ఇంకా నడవటం పూర్తిగా రాలేదు. అమ్మనో నాన్ననో పట్టుకుని నిలబడటం వచ్చు.

మెట్లెక్కుతున్న నేను మెష్ పట్టుకొని నిలబడ్డ సరయను చూశాను. ఒకకాలు ముందుకు వంచి మా అమ్మ లాగే నిలబడి వుంది. ఆ సంతోషంలో మెట్లెక్కుతూ చివరిమెట్టు మీద కాలు తడబడి నిలబడ్డాను.

సరయ పరుగు పరుగున ఆరడుగులు వేసింది. పడలేదు. నడవటం రాదు. పరుగెత్తింది. నాకు అలవికాని ఆనందం. బిడ్డపడకుండా పట్టుకొన్నాను.

కిలకిలా నవ్వింది. పూలు జలజల రాలాయి. మా అమ్మ నవ్వినట్లే నవ్వింది.

నడకరాని పాప ఎలా పరుగెత్తింది?

నన్ను చూచి! నేను పడతాననుకొందా? నేను పడరాదనుకొందా? నన్ను పట్టుకోవాలనుకుందా? కొడుక్కి దెబ్బ తగలకుండా కాపాడాలనుకొందా?

ఎందుకు పరుగెత్తింది? అందరికీ ఆశ్చర్యం!

వాళ్ళమ్మ దిష్టితీసింది. గుండెలకు హత్తుకొంది. ఏమేమో తినిపించింది. అయినా తల్లి దగ్గర్నుంచి జారి నా చేతుల్లోకి వచ్చి, కళ్ళలోకి చూచి కిలకిలా నవ్వింది. ఆ నవ్వు, మా అమ్మనుంచి, స్వర్గం నుంచి,

దిగివచ్చి పాపముఖంలో దైవదర్శనం కలిగించింది.

మూడో పుట్టిన రోజుకు తాత అమ్మమ్మల దగ్గరకు వచ్చింది.

నన్ను తాత అనటం లేదు. ఆమెను అమ్మమ్మ అనటం లేదు. నన్ను ఎత్తుకో, నడు, ఆగు ఉండు అంటూ ఉంది. కొడుకుతో తల్లి మాట్లాడినట్లే! సరయ ప్రవర్తన నా కూతురికి వింతగా ఉంది. నా బాల్యస్మృతుల జ్ఞాపకాల పెట్టెల మూతలన్నీ తీసి పెడుతూ ఉంది.

భాగీరథి వంట చేస్తున్నప్పుడు పైట చెంగు గుంజింది. 'ఏమి' అంటే చేతులు చాపింది. ఎత్తుకొంటే స్టాండుమీద దించమంది. దించితే ఉడుకుతున్న కూరను చూస్తూ ఉండిపోయింది. దించబోతే దిగలేదు. ఉప్పుడు ఆడుతూ కూర్చుంది.

ఉన్నట్టుండి 'పిల్లా నువ్‌లే' అంది.

చిటికెడు ఉప్పుతీసి ఉజ్జాయింపుగా చూచి, ఉడికేకూరలో వేసి, గరిట తీసుకుని కూర కలదిప్పింది.

ఆమె ఆశ్చర్యానికి అంతేలేదు.

పెళ్ళయిన తొలినాళ్ళలో తన అత్తగారు వచ్చి ఉప్పు చూచి చిటికెడు వేసేది. అలాగే చేసింది. ఉప్పు వేయటం, చేయి విదిలించటం, కూర కలబెట్టడం అంతా అత్తగారి తీరులో చేస్తుంటే, ఆమెకు ఆనాటి మధుర స్మృతులతో ఊపిరాడలేదు.

ఆకు కూరలు తరుగుతున్న నా కూతురికి ఎదురుగా సరయ కూర్చుంది. ఎడంకాలు పూర్తిగా ముందుకు చాపింది. కుడికాలు మడిచింది. గడ్డం కింద చేయి పెట్టుకుంది. ముందుకు వంగి కూర్చుంది.

భాగీరథి ఆ దృశ్యం చూచి "మీ అమ్మను చూపిస్తాను రమ్మ"ని నన్ను తీసుకుని పోయింది.

పాపను రోజంతా చూస్తూనే ఉన్నాను. నడక, కదలిక, చేయితిప్పటం, కాలు కదపటం, వంగటం, లేవటం, పిల్వటం, పలకటం అంతా మా అమ్మే!

నడుంమీద చేయి పెట్టుకుని వెనక్కు తిరిగి నవ్వటం మా అమ్మకే ప్రత్యేకం. ఆ హక్కు కూడా సరయ సొంతం చేసుకొంది.

సరయ తల్లిదండ్రులకు కొత్తగా కనిపించసాగింది. ఈ ఊరు వచ్చిన దగ్గర్నుంచి పాప మాటలు చేతలు గమ్మత్తుగా ఉన్నాయి.

"పాప ముద్దుగా ఉంది" అన్నాడు తండ్రి.

"వింతగా ఉంది" అంది తల్లి.

'ఇవన్నీ ఎక్కడ నేర్చుకుంది? ఎప్పుడు నేర్చుకొంది? ఎవరు నేర్పారు? ఏమిటీ వింత?" తల్లిదండ్రులు ఆశ్చర్యపోతున్నారు.

తలస్నానానికి భాగీరథి కుంకుడుకాయ రసం పిసికింది. సరయ టవలు నేలమీద ఈడుస్తూ బాత్‌రూమ్‌కు వచ్చింది. తలుపు వేసింది. బోల్టు అందలేదు.

నా వెనుక స్టూలు ఎక్కి, తలమీద నీళ్ళు పోసింది. భాగీరథిని రసం పోయమని అడిగింది.

నా తల పులమసాగింది. చిన్ని చేతులు, తమలపాకుల్లాంటి అరచేతులు.. కొంచెం నురుగెక్కింది. "ఈ విద్యలన్నీ ఎవరు నేర్పేరే" అంటే "నేనే" అంది.

సరయకు వాళ్ళమ్మ షాంపూతో తలస్నానం చేయిస్తుంది. కుంకుడు రసంతో కాదు. కొత్త విద్య. కుంకుడు రసంతో నేను మాత్రమే తలస్నానం చేస్తాను. అది నా బాల్యం నుంచి వచ్చిన అలవాటు. మా అమ్మకే తెలుసు. మా అమ్మ తలస్నానం చేయించినట్లే చేసింది సరయ.

వేడినీళ్ళు పోసింది. ముఖం కడిగింది. ముక్కూ మూతీ తుడిచింది. అన్ని పనులూ అమ్మలాగే! ఆ లేత చేతుల స్పర్శ, బలమైన మా అమ్మ చేతుల స్పర్శలాగా వుంది.

కళ్ళు కడిగి, 'కళ్ళు తెరు' అంది. తెరిచాను. ముఖంలోకి చూచి కమ్మగా నవ్వింది. అమ్మగా నవ్వింది. దేవతగా నవ్వింది. స్వర్గం దిగివచ్చినట్లుగా నవ్వింది. ఎంత అదృష్టం!

సరయ పసిగుడ్డులాగా లేదు. అమ్మలాగా ఉంది. అందం లాగా ఉంది. అదృష్టంలాగా ఉంది.

"సరయ తనే తలస్నానం చేస్తుందా?" నా కూతురిని అడిగాను.

"దాని ముఖం తలస్నానమా, స్నానం కూడా నేనే చేయించాలి"

తల ఆర్పుకొని కూర్చుంటే వచ్చి 'పొగ' అంది సరయ.

ఆ మాట ఎవరికీ అర్థం కాలేదు. అనుమానంగా చూశాను. మళ్ళీ 'పొగ' అంది.

మా అమ్మ తలస్నానం చేయించి సాంబ్రాణి పొగ వేసేది. కట్టెల పొయ్యి పోయి, గ్యాస్ స్టౌ వచ్చాక, సాంబ్రాణి పొగ నిజంగా ఒక లగ్జరీ. 'పొగ' అదే నేటి పొగ, ఒకనాటి నా తల్లి నిజం.

"వద్దులే!" అన్నాను.

"ఏమిటో" అని సరిగ్గా మా అమ్మ తిప్పినట్లు చేయి తిప్పుతూ పోయింది.

పొరుగిళ్ళలో సాంబ్రాణి పొగ చూచింది కాబోలు.

నేను తల దువ్వుకుంటుంటే, దువ్వెన లాక్కొని సోఫా ఎక్కి తల చిక్కు తీయసాగింది సరయ. నొప్పి కలగలేదు. చక్కగా చిక్కులేకుండా తల దువ్వింది.

చిన్న పిల్లలకిది సాధ్యమా? సాధ్యమయింది. పిల్లకాదు, పిడుగు. పాప కాదు తల్లి. సాధ్యమే.

చిన్ని చేతులు, బుల్లివేళ్ళు, లేత అరిచేతులు చేతికి అమరని దువ్వెన– వీటితో బాగా పెరిగిన జుట్టు, చిక్కులు పడ్డ తల, మెత్తగా, నున్నగా, వెంట్రుక తెగకుండా, ఊడకుండా దువ్వింది.

పాప తల చిక్కు తీస్తుంటే నిద్రవచ్చినట్లు అయింది. పూలు జల్లినట్లు, వెన్న జారినట్లు, ఎంత ముచ్చటగా దువ్వింది.

పడుకొంటానంటే "ఉండు!" అంది. పౌడరు తెచ్చింది ముఖానికి రాసింది. మెత్తగా, ఒత్తుగా, చిత్తం వచ్చినట్లు పౌడరు అద్ది, తుడిచి, సరిచేసి, తొంగిచూసి "సరే" అంది.


పాప చేతులు ముఖం మీద పొరాడుతుంటే వెన్నెల చల్లగా, తెల్లగా, తడీ పొడిగా, అల్లి బిల్లిగా అల్లర చిల్లరగా, అల్లుకొన్నట్లు, అతుక్కొన్నట్లు తీగ సాగినట్లు ముఖానికి తీపి గుర్తులు.

అమ్మ ఏ లోకంలో ఉందో!

'రా' అంటూ చూపుడు వేలు పట్టుకొని మంచం

## దటీజ్ ఐశ్వర్యా!

వివేక్ ఒబెరాయ్ పెళ్ళి ప్రకటనతో ఐసూ కొంచెం ఖంగుతింది. కానీ ఆమె ప్రొఫెషనల్ యాక్టర్. తాపీగా తన పని తాను చేసుకు వెళుతోంది. ఐశ్వర్యా ఎంత ఓపిక, నిబ్బరం కలిగిన వ్యక్తి అంటే కొన్ని నెలల క్రితం జరిగిన ఒక సంఘటనను ఉదాహరణగా చెప్పవచ్చు. సునామీ బాధితులకోసం జరిగిన ఒక 'షో'లో 'డోలారే' పాటకు ఆమె డాన్స్ చేయాల్సి వుంది. అంతకు ముందురోజు యాష్ చోప్రా సినిమా షూటింగ్. తొందరగా వెళ్ళిపోతానని చోప్రాని పర్మిషన్ అడిగినా ఆయన పట్టించుకోలేదు. అర్ధరాత్రి వరకూ షూటింగ్ జరిగింది. ఆ తరువాత ఇంటికెళ్ళి తెల్లారే వరకూ డాన్స్ ప్రాక్టీస్ చేసింది. అలసట కనబడనీయకుండా చిరునవ్వుతో మరుసటిరోజు డాన్స్ చేసింది. ప్రేక్షకుల చప్పట్లు గురించి వేరే చెప్పాలా!



దగ్గరకు తీసుకుని పోయి 'ఊ' అంది. పడుకుంటే తలుపు దగ్గరకు లాగింది.

నిద్రలేచేసరికి సరయ మంచం పక్కనే ఉంది. ''నువ్వు పడుకోలేదా'' అంటే, బదులాడకుండా 'నూని' అంది. కొబ్బరి నూనె తలకు రాస్తానంటుం దని అర్థమయి 'సరే' అంటే నూనె ఒద్దికగా చిన్ని చేతుల్లో వేసుకొని, పాముకొని తలకు రాసింది.

చుక్క కారలేదు. జారలేదు. తలకు నూనె ఎక్కువా కాలేదు. తక్కువా కాలేదు. బాత్‌రూమ్‌లో తన చేతులు కడుక్కొని తుడుచుకోవటానికి తన పైట చెంగు కోసం వెతికినట్లుగా వెతికి టవలుతో చేతులు శుభ్రం చేసుకొంది.

ఎవరీ పాప? నా మనుమరాలేనా? పసికూనేనా? తన వీపు మీది పైట కొసలు వెతకటం ఏమిటి?

అమ్మా నన్నింకా లాలించాలని ఉందా? నా మీద ప్రేమ తీరలేదా? నన్నింకా పెంచి పెద్ద చేయాలనే ఆశ పెంచుకుంటున్నావా?

భాగీరథి అన్నం వడ్డించింది. కూర్చు న్నాను. పాప వచ్చి చేయి లాగి టేబుల్ ఎక్కించమంది. పాత్రలు సర్ది కూర్చోబె ట్టాను.

''ఏం చేస్తున్నావే? మా నాన్నను అన్నం తిననీవా?'' అంటూ వాళ్ళమ్మ కసురుకొంది.

సరయను ఎవరు ఏమి అన్నా నాకెం దుకో బాధగా ఉంటుంది. అందుకే సర్దుతూ ''మా అమ్మ నాకిప్పుడు అన్నం పెడుతుంది'' అన్నాను. పాప చేయ బోయే పని తెలిసిపోయింది.

పచ్చడి కలిపింది. తినిపించింది. వేపుడు కలిపి నేయి వేసి నోటికి అందిం చింది. పప్పన్నం చారు బువ్వ పెరుగుముద్ద పెట్టింది.

మా అమ్మ ఏ క్రమంలో అన్నం వడ్డించి, తినిపిం చేదో అదే క్రమం.

చిన్నిచేతులు, చిచిన్ని వేళ్ళు, అన్నం కలుపు తుంటే ఆశ్చర్యం. వేడి అన్నం సెగలు కక్కి, లేత చేతులు కలుపుతుంటే కందిపోతాయని కన్నీరు. నా కన్నీరు చూచి ''కారణం'' అంది. ''ఏంలేదు'' అన్నాను. ఎడమచేత్తో కన్నీరు తుడిచింది.

నాలుగేసి మెతుకులు, బుజ్జి ముద్దలు కిందపడ కుండా, పెదాలకు తగలకుండా నోటికి అందించడం పెద్దలకు కూడా కష్టమే. సులువుగా తినిపించింది.

పిల్లలకు అన్నం పెట్టే తల్లుల్ని చాలామంది మనం చూసివుంటాము. వాళ్ళ కడుపుల్లోకి పోయే అన్నం కంటే, మూతికి, చేతికి, ప్లేటుకు, టేబిల్‌కు అతుక్కుపోయే అన్నమే ఎక్కువ.

పిల్లలకు అన్నం తినిపించడం అతి సుకుమార ప్రక్రియ.

కానీ, చిన్న బుజ్జి, పెద్దవాడికి ఎంత ముచ్చట గానో తినిపించింది అన్నం.

మెతుకు టేబిల్‌మీద పడలేదు. మూతికి అన్నం మరక అంటలేదు. ప్లేటు మూతి కడిగినట్లున్నాయి. కడుపునిండా తిన్నాను.

మూతి కడిగి, తుడిచి, టవల్ చేతికిచ్చి దించ మని, దించితే టేబిల్ దిగి, ఏదో పని ఉన్నదాని మాదిరిగా వంటగదిలోకి పోయింది.

అమ్మలాగే- అందంగా ఆప్యాయంగా, ఆరో గ్యంగా, ఆత్మీయంగా, వంటగదిలో ఏంచేస్తూ వుందో. నిగిడి నిగిడి సింకులో చేయి కడుక్కొంటూ ఉంది.

మా సరయకు పాతికేళ్ళు. నాకు ఐదేళ్ళు. అదీ పరిస్థితి. నన్నింకా పెంచి పోషించాలని ఆశ వుందేమో! అమ్మకదా!

అమ్మది నిండు జీవితం. అన్నీ తృప్తిగా, అంతా సంతృప్తిగా చూచింది. చేసింది.

నేను చివరి వాణ్ణి కావటంతో అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసింది.

నేను రిటైర్ అయినా నన్ను కంటికి రెప్పలా కాపా డుతూ వచ్చింది.

అయిదేళ్ళ వ్యవధిలో అమ్మ మూడేళ్ళ సరయగా పుట్టి పెరిగి నన్ను పెంచుకోవాలని చూస్తూ ఉంది.

**''అత్తమ్మకు కొడుకుమీది ప్రేమ తీర లేదు. బ్రతికినన్నాళ్ళు కొడుకును బంగారు కొండగా ముద్దుగా ముచ్చ టగా చూసుకొంది. ఇంకా ప్రేమ చంపు కోలేక, అత్తమ్మే నీ కూతురుగా పుట్టింది'' అని భాగీరథి కూతురుతో చెబుతూ ఉంది. ఆ మాటలు నాకెంతో హాయిగా వినిపించాయి.**

సరయ అన్నివిధాలా మా అమ్మలాగా ఉంది. స్వరూపం, స్వభావం మాత్రమే కాదు, మాట చేత కంటే కూడా, ప్రేమ, అనురాగం, ఆత్మీయత అన్నివి ధాలా, అన్ని అందాలా, అన్నికోణాలా మా అమ్మను పోలుతూ ఉంది.

''ఎవరీ సరయ?''

''మా అమ్మేనా?''

మా అమ్మ అంటే నాకెంతో భక్తి. ప్రేమ. ఇష్టం. ఎప్పుడూ గుర్తుకు వస్తుంది. అమ్మ పెంపుదల ప్రేమ మరుపురావు.

మా అమ్మను నేను మర్చిపోలేదు. ఆమె నాలో దాగి వుంది. ఇమిడి ఉంది. తానే నేను. నేనే తాను.

తనకు తెలియని, తానింతవరకు చేయని చాలా పనులు ఇవాళ సరయ చేసింది. ఎలా?

మా అమ్మ నాకు ఇష్టం. సరయ మరీ ఇష్టం.

ఇద్దరిమీద ఒకే ఇష్టం. ఒకే ఇష్టం వల్ల ఇద్దరూ ఒకటే అయ్యారా? అంతేనా? అంతకంటే విశేషం ఏమీ లేదా? ఏదో ఉంది!

అందరికీ సరయ వింతగా విచిత్రంగా కనిపిస్తూ ఉంది. పాప పనులు మాటలు తల్లిదండ్రులకు అద్భుతంగా ఉన్నాయి. ''ఈ పాప మీ పాపేనా?''

పాపను ముద్దు చేయటం వల్ల ఇలా ఉంటుంది అనుకోవటం నాకు న్యాయంగా అనిపించలేదు.

''అత్తమ్మకు కొడుకుమీది ప్రేమ తీరలేదు. బ్రతికి నన్నాళ్ళు కొడుకును బంగారు కొండగా ముద్దుగా ముచ్చటగా చూసుకొంది. ఇంకా ప్రేమ చంపుకో లేక, అత్తమ్మే నీ కూతురుగా పుట్టింది'' అని భాగీరథి కూతురుతో చెబుతూ ఉంది. ఆ మాటలు నాకెంతో హాయిగా వినిపించాయి.

రాత్రి పడుకొన్నప్పుడు సరయ వచ్చి తల దగ్గర కూర్చుంది. తలలో చేయిపెట్టి నిమురుతూ ''నిద్రా?'' అని ప్రశ్నించింది. ''ఊ'' అంటే 'సరే' అంది కానీ వెళ్ళిపోకుండా తల సవరిస్తూనే ఉంది.

సరయకు అంకెలు వచ్చు. అక్షరాలు వచ్చు. రైమ్స్ వచ్చు. పాటలు పాడింది. కళ్ళు తిప్పింది. చేతులు తిప్పింది. ముక్కూ మూతీ వంకరగా పెట్టింది. ముచ్చట్లు చెప్పింది. స్కూలు, టీచర్లు, ఆయా, నేనూ, స్కూలు సంచి గురించి చెప్పింది.

పిల్లలు కొందరు చురుకుగా ఉంటారు. అన్నీ గబ గబా నేర్చుకుంటారు. వాటిని అర్థం చేసుకోవచ్చు. సరయ చురుకైన పాప.

కానీ, అమ్మాయి అమ్మకావడమే అర్థం కావటం లేదు.

దుప్పటి సరయ చేతికి అమరదు. బలం చాలదు. కానీ ముఖం దాకా లాగింది.

''కబుర్లు చాలు, రా. పడుకుందువుగానీ'' అని వాళ్ళమ్మ పిలిస్తే పోలేదు. పైగా ''రాను'' అంది.

''మా అమ్మను నా దగ్గరే ఉండనివ్వు తల్లీ'' అన్నాను.

''నేను అమ్మ, అమ్మతల్లి?'' అనడిగింది.

ఆ అవగాహన సామాన్యం కాదు. నాకు ఆశ్చర్యం.

చిన్నతనంలో మా అమ్మ గుండెల మీదే నిద్ర పోయే వాణ్ణి స్కూలు వయసుదాకా.

సరయ నా గుండెల మీద పడుకొంది.

నన్ను తన గుండెల మీద వేసుకోవాలనుకొని, శారీరక శక్తి చాలక, పుత్రపరిష్వంగ సుఖం వదులుకో వటం ఇష్టం లేక, నా గుండెల మీద పడుకొంది కాబోలు.

మెడచుట్టూ చేతులు వేసింది. చూపుడు వేలు తీసుకొని పిడికిట్లో దాచిపెట్టుకుంది.

బుగ్గమీద ముద్దుపెట్టి ''నిద్రపో'' అంది అమ్మ లాగా. నాకు మాగన్నుగా నిద్ర.

సరయ మా అమ్మే. మా అమ్మే పుట్టింది. మా అమ్మ సరయలో కలిసి పోయింది. సరయగా పుట్టింది. ఇద్దరూ వేరు వేరు కారు. ఒకరే! అమ్మే సరయ. సరయే అమ్మ. మా అమ్మే!

మగత నిద్ర మధురంగా ఉంది.

నిద్దట్లో నా బుగ్గమీద చిచ్చికొడుతూ ఉంది. అమ్మ అనురాగం బుగ్గమీద వాలినట్లుంది. చిరు గాలి తోలినట్లుంది. సుదూర తీరాల మధుర సంగీతం అవ్యక్త మధురంగా వినిపించినట్లుంది. దేవతల పూల పరిమళం పరిచినట్లుంది. చేయి సన్నగా చిన్నగా, లేతగా, పసిగా, వెలుగులా ఉంది.

సరయను ఎడం చేత్తో వాటేసుకుని మగత నిద్దట్లో దుప్పటి కప్పాను.

ఉన్నట్టుండి ఎందుకో ''అమ్మా'' అని పిలిచాను. ''కన్నా'' అని పలికింది మా అమ్మ.